బాధిత కుటుంబాలకు పరామర్శ

మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన గువ్వల

బల్మూరు, అక్టోబర్ 30 : మండలంలోని రాంనగర్ కాలనీ, తుమ్మెన్‌పేట గ్రామాల్లో మృతుల కుటుంబస భ్యులను బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు బుధవారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ శ్రీరాంనాయక్ తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని.. మృతదేహం వద్ద నివా ళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట విండో చైర్మన్ నర్సయ్య యాదవ్, గోపాల్‌నాయక్, సురేశ్, సురేందర్, బాల స్వామి తదితరులు ఉన్నారు.

నేరాల అదుపునకు సహకరించాలి : డీఎస్పీ

పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

అమ్రాబాద్, అక్టోబర్ 30 : నేరాల అదుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివా సులు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టే షన్‌ను బుధవారం డీఎస్పీ తనిఖీ చేశా రు. రికార్డులను పరిశీలించిన అనంతరం సి బ్బందితో మాట్లా డారు. మొదటగా మండలంలోని మన్ననూ ర్, మాచారం, అమ్రాబాద్, కుమ్మరోనిపల్లి, మాధవానిపల్లిలో ప్రజలు సీ సీ కెమెరాలను ఏర్పాటు చేసుకు నే దుకు ముందుకు రావాలన్నారు. ఆతరువాత మరిన్ని గ్రామాల్లో బిగిం చకోవాలన్నారు. ప్రతి ఒక్క వ్యాపార సముదాయాలు, ఇండ్లల్లో సీసీలు ఉంటే నేరాల అదుపునకు ఉపయోగప డుతుందన్నారు. నల్లమలలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే.. తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో సీఈవోకు వీడ్కోలు

సింగిల్ విండో సీఈవోను సన్మానిస్తున్న దృశ్యం

తాడూరు, అక్టోబర్ 30 : మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్న ఆంజనేయులుకు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీవో రఘునాథరావు, డిప్యూటీ సీఈవో మధుసూదన్‌రావు, కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడు రాజావర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు వు మాట్లా డుతూ సింగిల్ విండో సీఈవోగా గత 32 ఏండ్లపాటు సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో విండో అధ్యక్షుడు రాంచంద్రా డ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, విండో మాజీచైర్మన్ సమద్‌పాషా, సొసైటీ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఘనంగా సన్మానం

ఎంపీడీవోను సన్మానిస్తున్న దృశ్యం

తాడూరు, అక్టోబర్ 30 : తాడూరు ఎంపీడీవో జ్యోతి పరో షియాకు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమెను ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి ఎంపీడీవో జ్యోతిపరోషియా విధులు నిర్వహిస్తుందని ఆమె ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏపీవో చంద్రసిద్దార్థ, కట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల్లో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, మాజీసర్పంచులు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is here by informed to General public, My Clients 1) P. Swaroopa W/o Srisailam, aged: 67 years, Occu: House wife 2) Maheshwaramma W/o Ramulu, aged: 69 years, Occu: House wife, both are R/o. Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist, Telangana State are the owners and possessors of the Land in Sy.No 69/1 an extent of Ac 0-20 Gts,Situated at Kalwakurthy shivar of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State enjoying the same. But on 18-10-2024 while going to Kalwakurthy Thasildar Office, they lost their above Land Original Registered Sale Deed vide Document No. 2606 /1985 even after their through search and efforts it was not traced out as such if anybody have seen or found the above mentioned Registered Sale Deed vide Document No. 2606 /1985 the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH Advocate / Notary
Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist. TS
Cell Nos. 9394825107, 9110311077

ఓపీ శాతాన్ని పెంచాలి : డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

బిజినేపల్లి, అక్టోబర్ 30 : ఓపీ శాతాన్ని మరింత పెంచాలని డీఎం హెచ్ వో స్వరా జ్యలక్ష్మి అన్నారు. బుధవా రం మండలంలోని పాలెం, బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమయపాల న పాటించాలన్నారు. ప్రజలకు ని త్యం అందుబాటులో ఉండి సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్య లు తీసుకుం టామన్నారు. అనంతరం వ్యాక్సినేషన్ నిల్వలు, రికార్డులను పరి శీలించారు. కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, LAMBADI PANDUNAIK, R/o. 4-42, Kothapally Thanda, Madour Mandal, Mahabubnagar-509 411, TS. Changed My Name as VISLAVATH PANDU NAIK, S/o. Hajya Naik.

NT-334534

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నూతన విధివిధానాలతోనే మిల్లర్లకు ధాన్యం

- **అదనపు కలెక్టర్ సీతారామారావు**

రైస్‌మిల్లర్లతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 30 : రైస్‌మిల్లర్లు వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వం నిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంకు గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్‌ను పౌరసరఫరాల కార్పొరేషన్‌కు వివరాలు అందజేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ సీతారామారావు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై నూతన విధి విధానాలపై అవగాహన సమావేశాన్ని మిల్లర్లతో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం జీవో27 ద్వారా తీసుకొచ్చిన కొత్త విధి విధానాలను పాటించాలన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరి గిందని, అందులో గతంలో ఎలాంటి బకా యిలు లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకుగ్యారెంటీ లేదా 25శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయా ల్సి ఉందన్నారు. రెండోరకం మిల్లర్లు గత బకా యిలు తోపాటు పెనాల్టీ ఉన్నవారు 20శాతం సెక్యూరిటీ డిపాజిట్ ఉండాలన్నారు. మూడోరకం మిల్లర్లు వందశాతం బకాయిలు చెల్లించి 25శాతం పెనాల్టీ పెండింగ్ ఉన్న వారు 25శాతం పెనాల్టీ లేదా 25శాతం బ్యాంకు గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. నాలుగో రకం మిల్లర్లు డిఫాల్టర్లుగా ఉన్న వారికి ధాన్యం కేటా యిం చబడదన్నారు. రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపుమిల్లింగ్ చార్జీలు కూడా అంద జేయడం జరుగుతుందన్నా రు. దొడ్డురకం ధాన్యానికి క్వింటాకు రూ.30, అలాగే సన్నరకానికి రూ.40 చొప్పున అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరు గుతుందన్నారు. మిల్లర్లు అందరూ ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. మిల్లర్లు తప్పనిసరిగా సన్న, దొడ్డురకం ధాన్యాన్ని దిగుమ తులు చే సుకోవాలన్నారు. జిల్లాలో కొను గోలు కేంద్రాలను ఇ ప్పటికే 127 ప్రారంభిం చడం జరి గిందని, కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం అన్ని వసతులను కల్పించారన్నారు. రైతులకు ఎలాంటి ఇ బ్బం దులకు గురిచేయకుండా కొను గోలు ప్రక్రియను సజా వూ నిర్వహించేందుకు మిల్లర్లు పూర్తి స్థాయిలో జిల్లాయంత్రాంగానికి సహాయ సహకారాలను అందించాలని ఆయన సూచించారు. సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందజేసే ప్రక్రియను మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువు నేటితో ముగిసిందని, అందుకు మిల్లర్లు పెండిం గ్‌లో ఉన్న సీఎంఆర్‌ను వెంటనే అందజేయాలని సూచించారు. సమావేశంలో సివిల్ సప్లయ్ డీఎం రాజేందర్, జిల్లా పౌరసరఫరాల శాఖా ధికారులు, రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.

ఉమ్మడిజిల్లా హాకీజట్టుకు విద్యార్థిని ఎంపిక

విద్యార్థిని శ్రావణితో పాఠశాల యాజమాన్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 30 : అండర్-17 హాకీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన సీఎన్ఆర్ విద్యార్థిని శ్రావణి ఎంపికైంది. మంగ ళవారం వనపర్తిలో ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదానంలో హాకీ ఉమ్మడి జిల్లా జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ మేరకు నాగర్‌క ర్నూల్ జిల్లా నుంచి 9వ తరగతి చదువుతున్న శ్రావణి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. నవంబర్‌లో నిజామాబా డ్‌లో నిర్వ హించే రాష్ట్రస్థాయి హాకీ బాలికల జట్టులో ఉమ్మడి మహబూ బ్‌నగర్ జట్టులో పాల్గొనను న్నట్లు తెలిపారు. విద్యార్థి ఎంపిక కావడంపై పాఠశాల ఫౌండర్ భాస్కర్‌రావు, చంద్రకళ, ప్రిన్సిపాల్ నర్సింహామూర్తి, యాజమాన్యం ఫసియొద్దీన్, వెంకటేశ్వర్ రావు, పీఈటీలు ఆనంద్, సత్యనారాయణ, నరేశ్, గోపి ఉపా ధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

బహుమతులు అందజేస్తున్న వెల్దండ ఎంఈవో చంద్రుడు

వెల్దండ, అక్టోబర్ 30 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని ఎంఈవో చంద్రుడు అన్నారు. బుధవారం స్థానిక మోడల్ పాఠశాల ఆవర ణలో నిర్వ హించిన అండర్-14 మండల స్థాయి 68వ ఎస్‌జీఎఫ్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్‌జీఎఫ్ క్రీడలను విద్యార్థులు వినియో గిం చకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, కార్యదర్శి పాండు, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్యగౌడ్, పోచమ్మగడ్డతాండ మాజీసర్పంచ్ పంతుల, హెచ్ఎం, వ్యాయామ ఉపా ధ్యా యులు విద్యార్థులు ఉన్నారు.

ఖోఖో అండర్-14లో సత్తా

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 30 : ఖోఖో అండర్-14లో ఎంఎ స్ఎన్ విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం వెల్దండలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అచ్చంపేట పట్ట ణంలోని ఎంఎ స్ఎన్ విద్యార్థులు సత్తాచాటి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం రెడ్డి, కరస్పాం డెంట్ మన్సూర్ ఖాన్, ప్రిన్సిపాల్ వెంకటయ్య విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు రాజేందర్, సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సుడ్రైవర్‌పై కేసునమోదు

అచ్చంపేట (లింగాల), అక్టోబర్ 30 : లింగాలలో సెయింట్‌పీటర్ పాఠశాల బస్సు డ్రైవర్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం పాఠశాల నుంచి విద్యార్థులను బస్సులో తీసుకెళ్తుండగా రాయవరం, కేసీతండా మధ్యలో ప్రమా దానికి గురైందన్నారు. ఆ సమయంలో డ్రైవర్ మద్యం మత్తులోఉన్నాడని, నిర్లక్ష్యంకార ణంగానే ప్రమాదం జరి గినట్లు తెలిపారు. కాగా ఘటనకు సంబంధించి డ్రైవర్‌పై బుధవారం డ్రంకెన్‌డ్రైవ్ కేసునమోదు చేశామన్నారు.

తమ్ముడిపై .. అన్న ఫిర్యాదు

ఊర్కొండ, అక్టోబర్ 30 : తమ్ముడిపై అన్న కేసున మోదు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి మండల కేంద్రానికి చెందిన కృష్ణయ్య అనే రైతు తన వ్యవ సాయ పొలంగట్టుపై రాయికడ్డీల కంచె ఆమర్చుకోవడంతో తనసోదరుడు బాలస్వామి వాటిని విరగ్గొట్టారు. కృష్ణయ్య తన సోదరునిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తానన్నారు.

తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులపై కేసు నమోదు

వెల్దండ, అక్టోబర్ 30 : తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులపై కేసుమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అంతిరెడ్డిపల్లికి చెందిన అంతిరెడ్డి కళావతమ్మ, చంద్రా డ్డే అనే వృద్ధ దంపతులు కన్న కొడుకులు పట్టించుకోవడం లేదంటూ స్థానిక పోలీస్‌స్టేషన్, కల్వకుర్తి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఇద్దరు కుమారులైన అంతిరెడ్డి అరవిందర్‌రెడ్డి, అంతిరెడ్డి వసంత డ్డే తల్లిదండ్రుల పేరుపై ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఇద్దరు పెళ్లిలు చేసుకొని తమకు అన్నం పెట్టకుండా ఇబ్బం దులకు గురి చేస్తున్నారని, పట్టిం చకోవడం లేదంటు వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు వుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురు మూర్తి తెలిపారు.

ఎస్సై కురుమూర్తిపై డీజీపీకి ఫిర్యాదు

వెల్దండ, అక్టోబర్ 30 : స్థానిక ఎస్సై కురు మూర్తిపై డీజీపీ, ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు మండలంలోని అంతిరెడ్డిపల్లికి చెందిన అంతిరెడ్డి అరవిం దెడ్డి బుధవారం ఒక ప్రక టలో తెలిపారు. తన కుటుంబ సభ్యులపై అంతిరెడ్డి చంద్రా రెడ్డి అంతిరెడ్డి వసంత రెడ్డి కొంత కుటుంబ తగాదాలతో వెల్దండ పోలీసులను ఆశ్రయించారు. అయితే వారి తరపున మాట్లా డేదుకు బుధవారం అరవిందర్‌రెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సైని కలవగా, అకార ణంగా అస భ్యకరంగా దూషించాడని అరవిం దెడ్డి ఆరో పించారు. దీనిపై డీజీపీ, ఎస్పీలకు ఫిర్యాదు చేశానని, న్యాయం జరగక పోతే హైకోర్టును ఆశ్రయిస్తానని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.

బైక్ చోరీ..

బిజినేపల్లి, అక్టోబర్ 30 : మండలంలోని మరికల్‌లో మంగళవారం రాత్రిఇంటి ముందున్న బైక్ చోరీకి గురైనట్లు ఎస్సై నరేందర్ రెడ్డితెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చంద్ర శేఖర్ మంగ ళవారం ఇంటి ముందు బైక్‌ను నిలిపి ఉంచాడు. బుధవారం తెల్లవారు జామున చూడగా బైక్ చోరీకి గురైనట్లు తెలిపారు. సీడీ డీలక్స్ బైక్ చోరీకి గురైందని బాధితుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అచ్చంపేట (లింగాల), అక్టోబర్ 30 : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఆయన కథనం మేరకు.. చెన్నంపల్లి దారిలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా బుధవారం తెల్లవారు జామున ఇసుక తరలి స్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అయితే, డ్రైవర్ పరారీలో ఉన్నారు. ట్రాక్టర్‌ను స్టేషన్‌ను తరలించి కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

కులగణను పకడ్బందీగా నిర్వహించాలి

సర్వేపై సూచనలు చేస్తున్న ఆర్డీవో

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 30 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బం దీగా నిర్వహించాలని ఆర్డీవో, మండల ప్రత్యేకా ధికారి శ్రీనూ సూచించారు. మంగ ళవారం పట్ట ణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవర ణలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో వెంకట్రాములు ఆధ్వర్యంలో ఎన్యూమ రేటర్లకు, సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో హాజరై మాట్లా డారు. కార్యక్రమంలో ఎంపీవో సునీత, ఏపీఎం శ్రీనివాసులు ఉన్నారు.

చారకొండలో..

చారకొండ, అక్టోబర్ 30 : కులగణన సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్, తాసీల్దార్ సునీత అన్నారు. బుధవారం రైతువేదికలో పంచాయతీ కార్యదర్శులు తదితరులకు శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, డీటీ విద్యాధరిరెడ్డి, ఆర్‌డ బ్లూఎస్ ఏఈ రితీశ్, ఏపీఎం బాలచందర్, ఏపీవో లక్ష్మయ్య, ఈసీ రవినాయక్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, అక్టోబర్ 30 : కుటుంబ సర్వేపై రైతు వేదికలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, అంగన్‌వాడీ టీచర్లు, క్షేత్రస హాయకులు, బుక్‌కీపర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి గోవిందరా జులు మాట్లా డారు. కార్యక్రమంలో ఎంపీవో రాములునాయక్ తాసీల్దార్ కృష్ణయ్య, ఎంఈవో సత్యనారాయ ణజెట్టి, ఏవో కమల్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటింటికీ స్టిక్కర్లు అతికించాలి

అమ్రా బాద్ అక్టోబర్ 30 : కుటుంబ సర్వే చేసిన ప్రతి ఇంటికీ స్టిక్కర్లు అతికించాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ రజిని సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, టీవోటీ శైలేంద్రకుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగాలలో.

అచ్చం పేట(లింగాల), అక్టోబర్ 30 : సర్వేను పకడ్బందీ నిర్వ హించాలని ఎంపీడీవో అంజనేయులు సూచించారు. ఎంపీపీ కార్యాలయంలో సర్వేపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ పాండునాయక్, ఎంపీవో చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 30 : ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇంటింటి సర్వేపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ అదనపు పీడీ రాజేశ్వరి మాట్లా డారు. కార్యక్రమంలో తాసీల్దార్ జేకేమోహన్, ఎంపీడీవో నాగేంద్రం ఎంపీవో సూపరిం టెం డెంట్ చంద్ర శేఖర్ డ్డి, కార్యదర్శులు, అంగ న్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటీ సర్వేపై శిక్షణ

కోడేరు, అక్టోబర్ 30 : కుటుంబ సర్వేపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సుధాకర్‌సింగ్ ఎంపీడీవో శ్రావ ణికుమార్, తాసీల్దార్ విజయ్‌కుమార్, డీటీ జయలక్ష్మి పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, అక్టోబర్ 30 : ఎంపీడీవో కార్యాలయంలో కులగ ణనపై పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీఎ తీవో నర్సిరెడ్డి మాట్లా డారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్, తాసీల్దార్ మురళీమోహన్, ఎంపీవో వెంకటేశ్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, అక్టోబర్ 30 : సర్వేను పకడ్బం దీగా నిర్వ హించాలని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కార్తీ కేకుమార్, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మణ్, ఏపీవో ఈశ్వర్‌జీ ఉన్నారు.

బల్మూరులో..

బల్మూరు, అక్టోబర్ 30 : కులగణన సర్వేను బాధ్యతగా చేప ట్టాలని ఆర్డీవో మాధవి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ప్రత్యేకా ధికారి శ్రీనివా సెడ్డి, తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, అక్టోబర్ 30 : ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో కార్యదర్శులకు కుటుంబ సమగ్రస ర్వేపైఅవగా హన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాంకోటి, ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, ఎంఈవో మురళీమోహన్, ఏపీవో సహదేవ్, ఏపీఎం నర్సింహులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మాజీఎమ్మెల్యేను కలిసిన నాయకులు

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో బీఆర్ఎస్ నాయకుడు అశోక్

వెల్దండ, అక్టోబర్ 30 : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపా ల్‌యాదవ్‌ను వెల్దండ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం హైదరాబా డ్‌లోని ఆయన నివాసంలో జైపా ల్‌యాదవ్‌ను చెదురుపల్లికి చెందిన బీఆర్ఎస్ మండల యువనాయకులు పోలె అశోక్‌తో పాటు పలు వురు నాయకులు కలి శారు. బొకే అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మరింత బలోపేతానికి బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలవాలని జైపాల్‌యాదవ్‌ను కోరినట్లు అశోక్ తెలిపారు.

కుల వివక్ష నిర్మూలనకు కృషి

చార కొండ, అక్టోబర్ 30 : గ్రామాల్లో కులవివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంటరానితనం పాటిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శంషుద్దీన్ అన్నారు. బుధవారం చంద్రాయ న్‌పల్లి శివాలయం వద్ద పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్ఐ రామకృష్ణ, హెచ్‌సీ శ్రీశైలం పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 30 : మండలంలోని పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కొన సాగుతుంది. బుధవారం మండలంలోని మరికల్, బండ వీతండా, రుక్నొద్దీన్‌గడ్డలో పశువైద్య అధికారులు, సిబ్బంది టీకాలను వేశారు. ఈ సందర్భంగా మొత్తం 537 పశువులకు టీకాలను వేసినట్లు మండల పశువైద్యా ధికారి ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యా ధికారిణి డా.శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా సగర సంఘం కమిటీల ఎన్నిక

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 30 : సగర సంఘం కమిటీల ఎన్నికను బుధవారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా సగర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. తాడూరులో చర్ల తిరుమలాపూర్, తిమ్మాజిపేటలోని గొరిట, తిమ్మాజిపేట, నాగర్‌క ర్నూ ల్‌లో నల్లవెల్లి, శ్రీపురం గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియ జే శారు. అధ్యక్షుడిగా చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు ఎన్నుకున్నారు.

ఉద్యోగి సేవలు చిరస్థాయిగా గుర్తుంటాయి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 30 : ఉద్యోగి చేసిన సేవలు చిర స్థాయిగా గుర్తుంటాయని ఎంపీడీవో నాగేంద్రం అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్‌గా పనిచే స్తున్న లక్ష్మయ్య ఉద్యోగ విరమణ ఎంపీడీవోతో పాటు, గ్రామ కార్యదర్శులు, ఉపాధి అధికారులు సన్మానించారు.

డాక్టర్ రవిశంకర్‌కు స్వర్ణనంది పురస్కారం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 30 : వైద్య రంగం తోపాటు కళారంగంలో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించినందుకు డాక్టర్ రవిశంకర్‌కు జాతీయ స్థాయి గౌతమి స్వర్ణ నంది పుర స్కారాన్ని అంద జేశారు. తన భక్తి పాటలు, నాటకాల ద్వారా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఇందుకు గానూ కెఎన్‌డీ ఛారిటబుల్ ట్రస్టు వారు మంగ ళవారం హైదరా బాడ్‌లోని రవి శంకర్‌ను ట్రస్టు స్వర్ణనంది అందించి సన్మానించారు.

స్టేడియం పేరు మార్చడం తగదు

అచ్చం పేటటౌన్, అక్టోబర్ 30 : పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం పేరును మార్చడం తగదని టీడీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు గణేశ్ పేర్కొన్నారు. బుధవారం స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. ఏపీ మాజీ దివంగత సీఎం ఎన్టీఆర్ పేరుతో 1996లో స్టేడియంను ఏర్పాటుచే శారన్నారు. అప్పటినుంచి ఎమ్మెల్యేలు ఎవరూ ఆ పేరును మార్చలేదన్నారు. అయితే, ఎమ్మెల్యే వంశీకృష్ణ స్టేడియం పేరును మారుస్తామంటూ ప్రకటించారని, అలాచేస్తే చూస్తూ ఊరుకు నే లేదని, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే ధర్నాలు చేస్తామని హె